ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
24-07-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 326 | పేజీలు : 8 | వెల : 4
JB జయభేరి



# 2024-25 కేంద్ర బడ్జెట్‌లో
# ఏపీకి వరాల జల్లు
# తెలంగాణకు మొండిచేయి

...మిగతాది 2 లో

## 2024 – 25 బడ్జెట్ అంచనాలు రూ.48.21 లక్షల కోట్లు..

- బీహార్‌కు రూ.41,000 కోట్ల ఆర్థిక సాయం అందించగా.. ఆంధ్రప్రదేశ్‌కు రూ.15,000 కోట్లు, పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు సహా ఇతర నిధులు వచ్చాయి..
- ఈ బడ్జెట్ తో తెలంగాణ ప్రస్తావన రాకపోవడం దురదృష్ట కరం..
- బడ్జెట్ వేళ..! తెలంగాణా డిమాండ్లు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, నవోదయ, సైనిక్ స్కూల్లు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుపై కేటాయింపులు..
- తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులైన కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులలో, ఏదైనా ఒక ప్రాజెక్టుకు జాతీయ హోదాల పై కేంద్రం తెలంగాణ రాష్ట్రం పట్ల బడ్జెట్ తో వివక్ష చూపించింది..! హామీలు మాటలకే పరిమితం అయ్యాయి...!
- ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలు.. మూలధన వ్యయం కోసం ఇచ్చే ప్రత్యేక ప్యాకేజీలో తెలంగాణకు నిధుల పెంపు, సింగరేణి కాలరీస్‌కు కొత్త బ్లాక్‌ల కేటాయింపు, స్మార్ట్ సిటీ మిషన్లపై బడ్జెట్‌లో కేటాయింపులు ఆశించినప్పటికీ.. కేంద్రం నుంచి మొండి చెయ్యే ఎదురైంది.
- సర్వేలు పూర్తయి ఉన్న 30 రైల్వే లైన్లకు నిధులు,కొత్త నవోదయ పాఠశాలలు, నేషనల్ డిజైన్ సెంటర్ ఏర్పాటుపైనా ఎలాంటి కేటాయింపులు జగరలేదు.. బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం మాత్రం బడ్జెట్ కేటాయింపుల విషయంలో తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించినట్టు కనిపించడం లేదు.. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తెలంగాణ ప్రజలు చెరో 8 ఎంపీ సీట్లను కట్టబెట్టారు.. ఇద్దరు కేంద్ర మంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగిన వాటాను పొందడంలో విఫలమయ్యారు..

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం

**జయభేరి, న్యూ ఢిల్లీ, జులై 23:**

కేంద్ర బడ్జెట్ పై తీవ్రంగా స్పందించారు సీఎం రేవంత్ రెడ్డి. కేంద్రంలోని మోదీ సర్కార్ పై ఆయన నిప్పులు చెరిగారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ పట్ల కక్ష పూరితం గా వ్యవహరించారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వికసిత్ భారత్ లో తెలంగా ణ భాగం కాదన్నట్లుగా కేంద్రం తీరు ఉందని ధ్వజ మెత్తారు. బీహార్, ఏపీకి తప్ప ఇతర రాష్ట్రాలకు కేటాయింపులు లేకపోవడం దారుణం అన్నారు. ఓట్లు, సీట్లు మాత్రమే తెలం గాణ నుంచి కావాలి.. కానీ, తెలంగాణ ఆత్మ గౌరవం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేదని మరోసారి రుజువైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించాల ని కోరుతూ ఢిల్లీకి 14సార్లు వెళ్లి వినతిపత్రాలు ఇచ్చి నా.. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేటాయిం చలేదని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రధాని మోదీని తాము పెద్దన్నగా భావించామని, తె లంగాణకు పెద్దన్నగా న్యాయం చేయాలని, నిధులు కేటాయించాలని ప్రధాని మోదీతో పాటు కేంద్ర మం త్రులను కోరినా ప్రయో జనం లేకపోయిందన్నారు. కేంద్ర బడ్జెట్ లో కనీసం తెలంగాణ అనే పదాన్నే ఉచ్చ



రించలేదని సీఎం రేవంత్ అన్నారు.

కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఇవాళ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా, నరేంద్ర మోదీ మంత్రివర్గంలో యూ నియన్ కేబినెట్ మినిస్టర్ గా కిషన్ రెడ్డి బాధ్యత వహిం చాలి. తెలంగాణకు జరిగిన అన్యాయానికి తెలంగాణ ప్రజలకు వెంటనే క్షమాప ణలు చెప్పి, తక్షణమే మోదీ మంత్రివర్గం నుంచి కిషన్ రెడ్డి తప్పుకోవాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## 2024 బడ్జెట్‌ను ప్రశంసించిన ప్రధాని మోడీ

**జయభేరి, న్యూఢిల్లీ జూలై 23 :**

ప్రధాని నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2024ను ప్రశంసించారు. 'ఈ బడ్జెట్ సమాజంలోని ప్రతి వర్గాన్ని బలోపేతం చేస్తుంది. ఈ బడ్జెట్ దేశంలోని పేదలు, గ్రామాలు, రైతులను సౌభాగ్యం దిశలో నడిపించనున్నది'' అని ఆయన వీడియో సందేశం ద్వారా తెలిపారు.''గత 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఈ బడ్జెట్ కొత్త మధ్యతరగతి సాధికారత కోసం. ఈ బడ్జెట్ ద్వారా యువతకు అపరిమిత అవకా శాలు లభిస్తాయి. ఈ బడ్జెట్ నుండి విద్య , నైపుణ్యం కొత్త స్థాయిని పొందుతాయి. ఈ బడ్జెట్ కొత్త మధ్యతరగతికి శక్తిని ఇస్తుంది.. ఈ బడ్జెట్ మహిళలు, చిన్న వ్యాపారులు, MSME లకు సహాయం చేస్తుంది, "అని మోడీ అన్నారు.విద్య , నైపుణ్యానికి బడ్జెట్ కొత్త పీఠం వేస్తుందని ప్రధాని అన్నారు. "ఇది మధ్యతరగతి ప్రజలకు కొత్త బలాన్ని ఇస్తుంది. గిరిజనులు, దళితులు , వెనుక బడిన వారిని బలోపేతం చేసే లక్ష్యంతో ఇది బలమైన పథకాలతో వచ్చింది. ఆర్థిక భాగస్వామ్యానికి భరోసా కల్పించేందుకు ఈ బడ్జెట్ తోడ్పడుతుంది'' అని ప్రధాని మోడీ అన్నారు.



## భారీగా తగ్గిన వెండి బంగారం ధరలు

**జయభేరి, ముంబై, జూలై 23:**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడో దఫా తొలి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. బడ్జెట్ లో బంగారం, వెండికి సంబంధించి భారీ ప్రకటనలు చేశారు. దీంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి బంగారం ధర 10 గ్రాములకు దాదాపు రూ.4000 తగ్గింది. ముంబైలో బంగారం ధర రూ.3531 తగ్గింది. పూణెలో బంగారం ధర రూ.3526 తగ్గింది. జలగావ్‌లో బంగారం ధర 3వేలు తగ్గింది. గోండియాలో బంగారం ధర రూ.400,

...మిగతాది 2 లో

## తెలంగాణకు గుండు సున్నా




**జయభేరి, హైదరాబాద్:**

తెలుగు కోడలు నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించాం. దక్కింది శూన్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం అయన కేంద్ర బడ్జెట్ పై స్పందించారు. రూ. 48 లక్షలు ఇరవై ఒక్కవేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారు. బడ్జెట్

...మిగతాది 2 లో

## ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతూ 4 శాతానికి చేరనుంది.. బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నిర్మలా సీతారామన్

...మిగతాది 2 లో



## ఏపీ, బీహార్ కు భారీగా నిధులు

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 23:**

ఎన్డీయే 3.0 కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యంగా ఉన్న ఏపీ, బీహార్‌లకు కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ) వరాల జల్లు కురిపించారు. ఏపీలో రాజధాని అమరావతికిప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే, నితీశ్ కుమార్ నేతృత్వంలోని బీహార్‌కు పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటించారు. అయితే, బీహార్‌కు

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఏపీ, బీహార్ కు భారీగా నిధులు

ప్రత్యేక హోదా ప్రకటించాలన్న డిమాండ్‌ను మాత్రం కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి బీహార్‌లో వివిధ ప్రాజెక్టుల కోసం రూ.26 వేల కోట్లు కేటాయించారు. అక్కడ ఎయిర్ పోర్టులు, విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. అలాగే, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల అభివృద్ధికి కూడా ప్రణాళిక రూపొందిస్తామన్నారు.కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ఏపీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ఈసారి బడ్జెట్‌లో వరాల జల్లు కురిపించారు. విభజన తర్వాత ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రానికి ఆర్థిక సాయం ప్రకటించి చేయూత అందించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి పూర్తిగా సాయం చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, రైతులకు పోలవరం జీవనాడి అని.. భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైనదని చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే జరిగేలా చూస్తామన్నారు.

ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి సహకారం అందిస్తామని అన్నారు. హైదరాబాద్ బెంగుళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి కూడా ప్రత్యేక నిధులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. అలాగే, రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని వెల్లడించారు.బీహార్‌లో కొత్త విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను నిర్మించేందుకు ఆర్థిక సాయం. పీర్ పాయింట్ వద్ద 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుతో సహా విద్యుత్ ప్రాజెక్టులు చేపడతారు. గయాలో ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి, పాట్నా పూర్ణియా ఎక్స్‌ప్రెస్ వే, బక్సర్ భాగల్పూర్ హైవే, బోద్‌గయా రాజ్‌గిర్ వైశాలి దర్భంగా, బక్సర్‌లో గంగానదిపై రూ.26 వేల కోట్లతో వంతెనల అభివృద్ధికి సాయం చేస్తామని నిర్మలమ్మ ప్రకటించారు. ఆక్సిలరేటెడ్ ఇరిగేషన్ ఫండ్ ద్వారా బీహార్‌లో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయిస్తామన్నారు. అలాగే, టెంపుల్ కారిడార్లు, నలంద యూనివర్శిటీ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కింది. అమరావతికి రూ. పదిహేను వేల కోట్లు ప్రకటించడంతో పాటు పోలవరం ప్రాజెక్టు వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. పోలవరానికి పెట్టే ప్రతి ఖర్చు నాబార్డు ద్వారా రీఎంబర్స్ చేస్తారు కాబట్టి బడ్జెట్ లో ప్రత్యేకంగా ఎంత మొత్తం అని చెప్పలేదు. ఇంకా ఏపీకి పారిశ్రామిక కారిడార్లు కూడా ప్రకటించారు. ఈ కేటాయింపులపై టీడీపీ నేతలు సంతృప్తి ప్రకటించారు. అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తి కోసం సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక సాయం ప్రకటించడంపై మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సంతృప్తి వెలిబుచ్చారు. ఏపీ ఆశించినవన్నీ కేంద్ర బడ్జెట్‌లో పొందుపరిచారన్నారు. అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇవ్వడంతో రాజధాని పనులను పరుగులు పెడతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేంద్రం మరోసారి స్పష్టంగా హామీ ఇవ్వడం .. ఆగిపోయిన వెనుకబడిన ప్రాంతాలకు నిధులిస్తామని చెప్పడం రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతుందని విశ్లేషించారు. ఏ ఏపీలో పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వడం వల్ల పారిశ్రామికాభివృద్ధి జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలు పుంజుకునేలా కేంద్ర బడ్జెట్ లఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా కేటాయింపులు చేశారనితాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంతోషం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి 15 వేల కోట్లు కేటాయించిన NDA ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలుతెలిపారు. వెనుకబడిన ప్రాంతాలకు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు కేటాయించారని దీని వల్ల అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం ప్రత్యేక సాయం చేయడంపై జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి (సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అమరావతికి రూ. 15 వేల కోట్లు ఇస్తామని ప్రకటించారని.. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని.. దేశానికి ఆహార భద్రత కల్పించాలంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి అని కేంద్ర మంత్రి చెప్పారని గుర్తు చేశారు.

## తెలంగాణకు గుండు సున్నా

మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే. ఆంధ్రప్రదేశ్ పునర్విజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అనేకసార్లు అభ్యర్థిస్తూలేఖలు కూడా రాశాం. ములుగు యూనివర్సిటీకి అదనపునిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ.. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేవటం లేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్ స్టిట్యూట్స్ వంటి కేంద్ర జాతీయ సంస్థలను ఇవ్వమని మేము కోరినప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ నుంచి ముంబై నాగపూర్, బెంగళూరు చెన్నై వంటి మార్గాల్లో పారిశ్రామిక కారిడార్లకు నిధులు అడిగినప్పటికీ వాటి గురించి స్పందన లేదు. మెగా పవర్ లూమ్ క్లస్టర్ తో పాటు నూతన హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని అడిగిన కూడా కేంద్రం స్పందించలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదు తెలంగాణకి మరోసారి ఈ కేంద్ర బడ్జెట్లో దక్కింది గుండుసున్నా. తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలి. 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు, బీహార్ కి దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలి. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్న విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. ఎందుకు ప్రాంతీయ శక్తులను బలోపేతం చేసుకోవాలో మరోసారి ఈ ఘటన మాకు తెలియజేస్తోందని అన్నారు. పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదు. ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళు. 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుడ్డు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారు. ఆంధ్రప్రదేశ్ కి నిధులు ఎక్కువ ఇచ్చినందుకు మాకు ఏం బాధ లేదు. సోదర రాష్ట్రంగా వారికి వచ్చిన కేటాయింపుల పైన, వారు బాగుండాలని కోరుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం పేరు చెప్పిన ప్రతిసారి ఎక్కడ కూడా తెలంగాణ అనే పదం ప్రస్తావించలేదు. రాజధాని అమరావతి కోసం, పోలవరం తో, పాటు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామని చెప్పారు. ఎపి ఇండస్ట్రియల్ కారిడార్లకు ప్రత్యేక నిధులు ఇస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కు బీహార్ కి మాత్రమే ఇచ్చి మిగిలిన 26 రాష్ట్రాలను చిన్న చూపు చూడడం నిజంగా బాధాకరం.

## భారీగా తగ్గిన వెండి బంగారం ధరలు

వాషిమ్‌లో రూ.2800 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు బడ్జెట్‌లో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో బంగారం, వెండి చౌకగా మారాయి. ఎందుకంటే దానిపై కస్టమ్స్ సుంకాన్ని 6%కి తగ్గించారు. ఆ ప్రభావం వెంటనే బంగారం ధరలపై పడింది. బంగారం ధర రూ.4,000 తగ్గగా, వెండి ధర కూడా గణనీయంగా పడిపోయింది. MCXలో గోల్డ్ ఫ్యూచర్స్ ట్రేడింగ్ సమయంలో, మంగళవారం 10 గ్రాములకు రూ.72,850 స్థాయిని తాకింది. బంగారంపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు ప్రకటన తర్వాత బాగా పడిపోయింది. ఇప్పుడు బంగారం ధర 10 గ్రాములు రూ.68,500 స్థాయికి చేరుకుంది.ఓ వైపు బంగారం ధర తగ్గగా, మరోవైపు వెండి ధర కూడా పడిపోయింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో వెండి ధర రూ.89,015కి చేరగా, అకస్మాత్తుగా రూ.4,740 తగ్గింది. ఇప్పుడు కిలో వెండి ధర రూ.84,275 తగ్గింది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ప్రసంగంలో బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 10 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం, అగ్రి ఇన్‌ఫ్రా అండ్ డెవలప్‌మెంట్ సెస్ 1 శాతం. ఇదికాకుండా, ప్లాటినంపై ఇప్పుడు సుంకాన్ని 6.4 శాతానికి పెంచారు. దిగుమతి చేసుకునే ఆభరణాలపై కస్టమ్స్ సుంకాన్ని కూడా తగ్గించారు.బంగారం మరియు వెండిపై కస్టమ్స్ సుంకం 6%కి తగ్గించబడింది, ఇది దేశీయ ధరలను కూడా తగ్గించవచ్చు మరియు బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. బంగారం మరియు వెండిపై ప్రస్తుత సుంకం 15%, ఇందులో 10% ప్రాథమిక కస్టమ్స్ సుంకం మరియు 5% వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ ఉన్నాయి. ఆర్థిక మంత్రి ప్రకటన తరువాత, ఇప్పుడు ప్రాథమిక కస్టమ్ డ్యూటీ 5 శాతం కాగా, సెస్ 1 శాతం ఉంటుంది.

# ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతూ 4 శాతానికి చేరనుంది

## బడ్జెట్ ప్రవేశ పెడుతున్న నిర్మలా సీతారామన్


- ద్రవ్యోల్బణం స్థిరంగా తగ్గుతూ 4 శాతానికి చేరనుంది
- నాలుగు అంశాలపై మధ్యంతర బడ్జెట్‌లో దృష్టి పెట్టాం
- ప్రధానమంత్రి అన్నయోజన పథకాన్ని ఐదేళ్లు పొడిగించాం
- ఉద్యోగం, స్కిల్, MSMEపై పూర్తిస్థాయి దృష్టి
- వచ్చే ఐదేళ్లలో 4 కోట్లమందికి ఉపాధికల్పించడం లక్ష్యం
- బడ్జెట్‌లో తొమ్మిది రంగాలకు ప్రాధాన్యం – నిర్మలా
- ఏడోసారి బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న నిర్మలా సీతారామన్
- పార్లమెంట్ ఉభయసభలు ప్రారంభమయ్యాయి.. లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నారు. 2014 నుంచి మోదీ సర్కారుకు ఇది 13వ బడ్జెట్ కాగా.. ఆర్థికమంత్రిగా నిర్మలా సీతారామన్ ఏడోసారి బడ్జెట్ ను ప్రవేశపెడుతున్నారు. 2047కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగినట్లు బడ్జెట్ ను రూపకల్పన చేశారు.




## 2024 బడ్జెట్‌లో ముఖ్యాంశాలు..

**ఏ రంగానికి ఎంత కేటాయింపు తెలుసుకుందాం...**

- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- కేంద్ర బడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు
- రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్
- మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో పెద్ద పీట - రూ.11.11 లక్షల కోట్లు కేటాయించిన కేంద్రం
- మహిళాభివృద్ధికి రూ.3 లక్షల కోట్లు
- గ్రామీణాభివృద్ధికి రూ.2.66 లక్షల కోట్లు
- అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
- స్టాంప్ డ్యూటీ పెంచుకునేందుకు రాష్ట్రాలకు అనుమతి
- మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ తగ్గింపు
- ముద్రలోన్ పరిమితి రూ.20 లక్షలకు పెంపు
- యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజ్
- విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
- కోటి ఇళ్లకు సోలార్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్
- ఐదు వరద బాధిత రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు
- MSMEలకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
- త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
- తనఖాలు, గ్యారంటీలు లేకుండా.. యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు
- 100 నగరాల్లో ప్లగ్ &ప్లే తరహా పారిశ్రామిక పార్కులు
- దేశంలో చిన్న ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి ప్రోత్సాహం
- వారణాసి తరహాలో గయాలో టెంపుల్ కారిడార్




**భారీగా పెరిగిన పన్నుశాతం**

- ప్లాస్టిక్ ఉత్పత్తులపై భారీగా పెరిగిన పన్నుశాతం
- ప్లాస్టిక్ ఉత్పత్తులపై 25 శాతం పెరిగిన పన్ను

**స్టాక్‌మార్కెట్లకు బడ్జెట్ షాక్..**

- కుప్పకూలిన స్టాక్‌మార్కెట్లు
- 1200 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్
- నిఫ్టీ 360 పాయింట్లు డౌన్
- స్టాండర్డ్ డిడక్షన్ వారికి మాత్రమే..
- ఆదాయపు పన్నుపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. స్టాండర్డ్ డిడక్షన్ రూ.50 వేల నుంచి రూ.75 వేలకు పెంచగా.. కొత్త పన్ను విధానంలో ఉన్నవారు మాత్రమే దీని వల్ల ప్రయోజనం పొందుతారు.

**వేతనజీవులకు ఊరట..**

- స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75 వేలకు పెంపు
- క్యాపిటల్ గెయిన్స్ విధానం సరళీకరణ.. లాంగ్ టర్మ్ గెయిన్స్‌పై 12.5 శాతం పన్ను
- క్యాపిటల్ కనిష్ఠ పరిమితి రూ.1.25 లక్షలు
- స్టార్టప్‌లకు ప్రోత్సాహకం.. ఏంజెల్ ట్యాక్స్ రద్దు

**బడ్జెట్‌లో ఊరట**

- తగ్గనున్న బంగారం, వెండి ధరలు
- సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు
- మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగింపు
- ఎక్స్‌రే మిషన్లపై జీఎస్టీ తగ్గింపు
- 25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు
- రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్

**కొత్త పన్ను విధానంలో మార్పులు..**

- సున్నా నుంచి రూ.3 లక్షల వరకు పన్ను సున్నా
- రూ.37 లక్షల వరకు 5 శాతం పన్ను
- రూ.710 లక్షల వరకు 10 శాతం పన్ను
- రూ.1012 లక్షల వరకు 15 శాతం పన్ను
- రూ.12 15 లక్షల 20 శాతం శాతం పన్ను
- రూ.15 లక్షల పైన 30 శాతం పన్ను
- కొత్త విధానంలో రూ.17,500 పన్ను ఆదా
- స్టాండర్డ్ డిడక్షన్ రూ.50వేల నుంచి రూ.75 వేలకు పెంపు
- కేంద్ర బడ్జెట్ - రూ.48.21 లక్షల కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయం రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు అంచనా
- నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు
- సంప్రదింపుల కమిటీ సిఫార్సుల ఆధారంగా త్వరలో నిర్ణయం

**ప్రత్యక్ష విదేశీ పెట్టుబడుల విధానంలో సరళీకరణ**

- ఇతర దేశాల్లో భారత్ పెట్టుబడుల విధానంలో సరళీకరణ
- వాణిజ్య అనుకూల విధానాలకు జన్ విశ్వాస్ బిల్లుతో మరిన్ని సంస్కరణలు
- భవిష్యత్ తరాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- యూఎల్ పిన్ ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయింపు
- ప్రతి భూకమతానికి యూఎల్ పిన్ నెంబర్ కేటాయింపు
- ప్రతి భూకమతాన్ని భూ ఆధార్ ద్వారా గుర్తింపు
- ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు
- దేశీయ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల వరకు రుణాలు

**ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పొడగింపు: ఆర్థిక మంత్రి**

- ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనను 5 సంవత్సరాలు పొడిగించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు.
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
- విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు
- మధ్యంతర బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన పథకాలు కొనసాగుతున్నాయి
- ఉద్యోగం, స్కిలింగ్, MSMEపై పూర్తిస్థాయి దృష్టి ఈ బడ్జెట్‌లో ఉంటుంది
- వచ్చే ఐదేళ్లలో 4 కోట్ల మందికి ఉపాధి కల్పించడం లక్ష్యం
- బడ్జెట్‌లో తొమ్మిది రంగాలకు ప్రాధాన్యం
- వ్యవసాయ పరిశోధనా రంగానికి ప్రాధాన్యత
- కొత్తగా 109 వంగడాలను ప్రవేశపెట్టాం
- వచ్చే ఏడాదిలోపు ప్రకృతి వ్యవసాయంలోకి కోటి మంది రైతులు
- నూనె గింజలు, పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంపునకు కృషి
- కూరగాయల ఉత్పత్తి కోసం భారీ స్థాయి క్లస్టర్ల అభివృద్ధి
- వ్యవసాయరంగంలో స్టార్టప్స్‌కు ప్రోత్సాహం
- వ్యవసాయ రంగానికి డిజిటల్ టెక్నాలజీ అనుసంధానం

**తయారీరంగానికి కేటాయింపులు..**

- MSMEలకు క్రెడిట్ గ్యారంటీ పథకాలు
- త్వరలో రూ.100 కోట్ల రుణాలు ఇచ్చే కొత్త పథకం
- తనఖాలు, గ్యారంటీలు లేకుండా యంత్రపరికరాల కొనుగోలుకు టెర్మ్ రుణాలు

**బడ్జెట్ థీమ్.. తొమ్మిది అంశాలు**

- వ్యవసాయంలో ఉత్పాదకత పెంచడం
- ఉద్యోగం, నైపుణ్యాలు పెంచడం
- మానవ వనరుల అభివృద్ధిసామజిక న్యాయం
- తయారీరంగం, సేవలు
- పట్టణాల అభివృద్ధి
- ఇంధన భద్రత
- మౌలిక వసతుల అభివృద్ధి
- ఆవిష్కరణలు, పరిశోధనఅభివృద్ధి
- కొత్తతరం సంస్కరణలు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం
- ఎంఎస్ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు
- ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్ ఫాం ఏర్పాటు
- 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పన
- వంద నగరాల్లో ప్లగ్ అండ్ ప్లే తరహాలో పారిశ్రామిక పార్కులు
- 12 విస్తృతస్థాయి పారిశ్రామిక అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు
- పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికుల కోసం




**కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక ప్రాధాన్యం**

- అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రత్యేక ఆర్థిక సాయం
- రూ.15 వేల కోట్లు కేటాయించిన కేంద్రం
- వివిధ ఫైనాన్స్ సంస్థల నుంచి నిధుల కల్పన
- పోలవరం ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని నిర్ణయం
- ఆర్థికవృద్ధి కోసం అదనపు కేటాయింపులు
- చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- వచ్చే ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల అభివృద్ధి
- నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తాం
- భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ
- స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంపు
- రూ.26 వేల కోట్లుతో బిహార్‌లో నూతన హైవేలు, వంతెనల నిర్మాణం

**వికసిత్ భారత్ దిశగా బడ్జెట్ ప్రణాళికలు**

- పేదరికం, యువత, మహిళ, అన్నదాతలకు బడ్జెట్ లో ప్రాధాన్యత కల్పించాం
- వ్యవసాయం, ఉద్యోగం,నైపుణ్యం, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, మౌలికసదుపాయాలకు అగ్ర తాంబూలం
- ఆహార, ఇంధనేతర ద్రవ్యోల్బణం 3.1 శాతానికి పరిమితమైంది
- దేశవ్యాప్తంగా అన్ని పంటలకు మద్దతు ధరలకు గణనీయంగా పెంచాం
- కనీసం 50 శాతం మిగులు ఉండేలా మద్దతు ధరలు సవరించాం
- విద్య, నైపుణ్యాభివృద్ధి కోసం లక్షా 48 వేల కోట్లు ఖర్చు చేస్తాం - నిర్మలా సీతారామన్

**అద్దె గృహాల నిర్మాణం**

- కార్మికుల నివాసం కోసం పారిశ్రామిక కేంద్రాల్లో డార్మిటరీ తరహా ఇళ్ల నిర్మాణం
- పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం
- రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం
- అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు
- ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం
- పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం
- భారత ఆహార భద్రతకు పోలవరం ఎంతో కీలకమైంది
- ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం
- విశాఖచెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం
- హైదరాబాద్‌బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు




**రూ.32.07 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్**

- విద్య, నైపుణ్యాభివృద్ధికి రూ.లక్షా 48 వేల కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు

**ఉద్యోగాలు – నైపుణ్యాలు**

- ఐదు పథకాల కోసం PM ప్యాకేజీ
- విద్య, ఉద్యోగాలు నైపుణ్యాల కోసం రూ.2 లక్షల కోట్లు
- ఇందులో ఈ ఏడాదిలో రూ.1.48 లక్షల కోట్లు
- ఉన్నత విద్యారుణాలకు రూ.10 లక్షలు

**ఆఫ్‌షోర్ మైనింగ్‌కు నూతన విధానం**

- మినరల్ మిషన్ ద్వారా జాతీయంగా, అంతర్జాతీయంగా కీలక ఖనిజాల గుర్తింపు, ఎగుమతులకు ప్రణాళిక
- సాగరగర్భంలో ఖనిజ నిక్షేపాల అన్వేషణ, తవ్వకాల కోసం ప్రత్యేక ప్రణాళిక

**బిహార్‌కు బడ్జెట్‌లో నిధుల వరద**

- బిహార్‌లో రూ.21,400 కోట్లతో 2400 మెగావాట్ల పవర్‌ప్లాంట్
- ఎయిర్‌పోర్టులు, మెడికల్ కాలేజీలు, స్పోర్ట్స్ సదుపాయాలు
- బిహార్‌కు నిధుల కల్పనకు బ్యాంకుల ద్వారా రుణాలు

**ఏపీకి వరాల జల్లు..**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక సహాయం
- వివిధ ఫైనాన్స్ సంస్థల నుంచి నిధుల కల్పన
- రూ. 15 వేల కోట్లతో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సాయం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు నిధులు..

**ఏపీకి గుడ్ న్యూస్..**

- కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక సదుపాయాలు, నిధులు కేటాయించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. బిహార్, జార్ఖండ్‌తో పాటు ఏపీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# యూనియన్ బడ్జెట్ 2024కి పరిశ్రమ స్పందన

- ప్రగతిశీల, అభివృద్ధి అనుకూల బడ్జెట్ 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేయడానికి ప్రయత్నించింది: FTCCI బడ్జెట్ రియాక్షన్ ప్రెస్ మీట్‌లో పరిశ్రమ అనుభవజ్ఞులు తెలిపారు

**జయభేరి, హైదరాబాద్, జూలై 23 :**




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 7వ బడ్జెట్ చాలా బాగుంది. ఇది ప్రగతిశీల బడ్జెట్ అని, వికాసిత్ భారత్‌కు బలమైన పునాది వేయడానికి ప్రయత్నించిన అభివృద్ధి అనుకూల బడ్జెట్ అని 107 ఏళ్ల నాటి తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (FTCCI) ప్రెసిడెంట్ సురేష్‌కుమార్ సింఘాల్ అన్నారు. ఆమె సమర్పించిన బడ్జెట్‌లో మన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ యొక్క మేధోపరమైన నిర్మాణాన్ని మనం చూడగలిగాము, అని సింఘాల్ అన్నారు. యూనియన్ బడ్జెట్ సమర్పణ ముగిసిన తర్వాత రెడ్ హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో సురేష్ సింఘాల్ తన సహచరులు, కమిటీ చైర్మన్‌లు, పరిశ్రమ అనుభవజ్ఞులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎంఎస్ఎంఇ రంగానికి, ఉపాధి, నైపుణ్యాలు, ఎంఎస్ఎంఇ, మధ్యతరగతి వంటి నాలుగు ప్రాధాన్యతా రంగాలకు పెద్దపీట వేయాలన్న ఆర్థిక మంత్రి ప్రతిపాదనను ఆయన స్వాగతించారు. 3 సంవత్సరాలలోపు అన్ని ప్రధాన MSME క్లస్టర్‌లకు సేవలను అందించడానికి, ప్రత్యక్ష క్రెడిట్‌ను అందించడానికి దాని పరిధిని విస్తరించడానికి కొత్త SIDBI శాఖలను తెరవాలనే ప్రతిపాదనను కూడా సింఘాల్ స్వాగతించారు. ఈ ఏడాది అటువంటి 24 శాఖలను ప్రారంభించడంతో, సేవా కవరేజీ విస్తరిస్తుంది అని ఆయన అన్నారు. ఇంకా, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఎఫ్‌డిఐ విధానాన్ని సరళీకృతం చేయడాన్ని ఆయన ప్రశంసించారు. కొత్త పన్ను విధానంలో జీతం పొందే ఉద్యోగి రూ. 17,500/వరకు ఆదాయపు పన్నును ఆదా చేయడం ద్వారా కొత్త పన్ను విధానాన్ని ఆయన స్వాగతించారు. ప్రజల చేతుల్లో ఎక్కువ డబ్బును కలిగి ఉండటానికి సహాయపడుతుంది అన్నారాయన. స్టార్టప్‌లలో పెట్టుబడులను పెంచే పెట్టుబడిదారుల వర్గాలకు ఏంజెల్ ట్యాక్స్ రద్దు ప్రతిపాదనను ఆయన ప్రశంసించారు. పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించేందుకు ముద్రరుణ పరిమితిని ఇప్పుడు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచడం సరైన చర్య అని ఎఫ్‌టిసిసిఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవికుమార్ అన్నారు. అయినప్పటికీ, వ్యవస్థాపకులు దీనిని బాగా ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఎఫ్‌టిసిసిఐ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్ శ్రీనివాస్ గరిమెళ్ల మొత్తం బడ్జెట్ చాలా బాగుందని అభిప్రాయపడ్డారు. MSMEలకు భారీ ప్రోత్సాహాన్ని అందించినందుకు MSMEల తయారీకి రూ. 100 కోట్ల క్రెడిట్ గ్యారెంటీ పథకం ప్రతిపాదించినందు ఆర్థిక మంత్రిని ఆయన ప్రశంసించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై చాలా దృష్టి పెట్టామని, చాలా ప్రాంతాలు సరళీకృతం అవుతున్నాయని, ఇది చాలా మంచిదని ఆయన అన్నారు. ఎఫ్‌టిసిసిఐ జిఎస్‌టి, కస్టమ్స్ కమిటీ చైర్మన్ ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. అన్ని ఆర్థిక, ఆర్థికేతర ఆస్తులకు దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను 10% నుండి 12.5% వరకు, 15 నుండి స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను పెంపు కారణంగా స్టాక్ మార్కెట్లు షాక్‌తో స్పందించాయని చెప్పారు. అభివృద్ధి ధోరణితో బడ్జెట్‌ను సమతుల్యం చేయడం అని ఆయన అభివర్ణించారు. బడ్జెట్‌లో ఎలాంటి నాటకీయ మార్పులు లేవని ఆయన తెలిపారు. భారత దేశంలో 56 కోట్ల మంది శ్రామిక జనాభా ఉన్నందున MSME, నైపుణ్యం వంటి సరైన రంగాలపై మంత్రి దృష్టి సారించారు. వీరిలో 11.4 కోట్ల మంది తయారీ రంగంలో ఉన్నారని, వ్యవసాయం, సేవల రంగంలో పెద్ద మొత్తంలో పనిచేస్తున్నారని ఇర్షాద్ అహ్మద్ తెలిపారు. దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అన్నారు.

ఇర్షాద్ ఇంకా మాట్లాడుతూ.. పెరుగుతున్న శ్రామికశక్తికి అనుగుణంగా వ్యవసాయేతర రంగంలో 2030 వరకు భారతదేశం సగటున సంవత్సరానికి 78.5 లక్షల ఉద్యోగాలను సృష్టించాల్సిన అవసరం ఉందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ప్రకటించారు. వర్కింగ్ ఉమెన్ కోసం డెడికేటెడ్ హాస్టల్స్, MSMEలకు క్రెడిట్ గ్యారెంటీలు బడ్జెట్ యొక్క కొన్ని సానుకూల లక్షణాలు.

తెలంగాణ గురించి మాట్లాడుతూ.. అనేక నిర్దిష్ట ప్రయోజనాలను ప్రకటించలేదని, అయితే ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, రాష్ట్రాలు తమ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వడానికి రూ. 1.5 లక్షల కోట్లు కేటాయించడం. మన రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగం సంక్షేమ చర్యల వైపు వెళుతున్నందున, తెలంగాణ రాష్ట్రం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎటువంటి డబ్బు లేకుండా పోయింది. అందుకే, కనీసం ఆర్ఆర్ఆర్ ప్రాజెక్ట్‌కి అయినా పెద్దమొత్తంలో మనం అందులో నుండి సహాయం పొందగలిగితే ఈ రూ. 1.5 లక్షల కోట్లు ఆశాకిరణం అని ఆయన అన్నారు.

సుధీర్, CA, FTCCI ప్రత్యక్ష పన్నుల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. ఐదు ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను చేరుకోవాలనే కేంద్ర ప్రభుత్వాల లక్ష్యానికి బడ్జెట్ బలమైన పునాది వేసిందని అన్నారు. ఆ దశకు చేరుకోవాలంటే మంచి పారిశ్రామిక వృద్ధి కావాలి. దీని కోసం, మాకు భారీ నైపుణ్యం కలిగిన workforce అవసరం. స్టాండర్డ్ డిడక్షన్ ప్రస్తుతం రూ.50,000 నుంచి రూ.75,000కు పెంచడాన్ని ఆయన స్వాగతించారు. జీతాలు తీసుకునే ఉద్యోగులు ఇప్పుడు డబ్బును ఆదా చేసేందుకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు. ఊహించిన విధంగానే ఆర్థిక మంత్రి ఏంజెల్ ఇన్వెస్టర్ల ఆదాయాలపై పన్నును రద్దు చేయడం ద్వారా స్టార్టప్ రంగాన్ని ప్రోత్సహించారు, ఇది వారి పెట్టుబడులను పెంచుతుంది. లేడీస్ వింగ్ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ కమిటీ చైర్ భగవతీ దేవి బల్ద్వా మాట్లాడుతూ.. జనాభాలో సగం మంది మహిళలే ఉన్నారన్నారు. హాస్టళ్లను నెలకొల్పడం ద్వారా మహిళా శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారించాలని, మహిళలకు ప్రత్యేక నైపుణ్యం కల్పించే కార్యక్రమాలకు భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి ప్రకటించారు. తయారీ రంగంలో ఉద్యోగాల కల్పనను పెంచేందుకు కొత్త పథకాన్ని కూడా ప్రకటించారు. మొత్తంమీద బడ్జెట్ పేదలు, మహిళలు, యువత, కిసాన్‌కు అనుకూలంగా ఉందని ఆమె అన్నారు. FTCCI యొక్క తక్షణ గత అధ్యక్షులు మీలా జయదేవ్, దేశంలో ఉన్నత విద్యకు మద్దతుగా ఆవిష్కరించబడిన 10 లక్షల రుణ పథకాన్ని స్వాగతించారు. దీని వల్ల చాలా మంది పేదలు ఉన్నత చదువులు చదివేందుకు దోహదపడుతుందని తెలిపారు.

టూరిజం కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న దాని కోచైర్ డి. రాంచంద్రం, టెంపుల్ కారిడార్‌లు, నలంద విశ్వవిద్యాలయం, సహజ ప్రకృతి దృశ్యాలు, సహజమైన బీచ్‌ల అభివృద్ధి, ప్రపంచ స్థాయి తీర్థయాత్ర మరియు పర్యాటక గమ్యస్థానాలుగా ఇతర వాటితో పాటు వంటి పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రకటించిన కార్యక్రమాలను స్వాగతించారు. కానీ అది సరిపోదు. పరిశ్రమ హోదా, టూరిజం పాలసీ వంటి మరిన్ని ప్రయోజనాల కోసం పరిశ్రమ ఎదురుచూస్తుంది. మౌలిక సదుపాయాల హోదా, మార్కెటింగ్ బడ్జెట్‌ల పెంపు, హాస్పిటాలిటీ, టూరిజం రంగాలపై జీఎస్‌టీ రేట్లను తగ్గించడం వంటి అనేక కీలక డిమాండ్లు నెరవేరలేదని ఆయన అన్నారు.



## నిరుపేద రోగుల సహాయకులకు అన్నదానం

**జయభేరి, హైదరాబాద్ :**

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో మంగళవారం మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆవరణలో పెద్దలు గౌరవనీయులు టీఎన్జీఎస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్, కేంద్ర సంఘ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, కొత్తగూడెం అధ్యక్షుడు రామారావు సమక్షంలో సుమారు 600 నిరుపేద రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. కార్యక్రమం తర్వాత పెద్దలు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.. దానంలో అతి గొప్పదానం అన్నదాన, ప్రతినెల పేదలకు అన్నదానడం చేయడం, దేవుడు ముజీబ్ కి ఇచ్చిన వరం. ఇంత చక్కటి వాతావరణంలో కీర్తిశేషులైన తల్లిదండ్రుల పేరు మీద ప్రతి నెల సేవా కార్యక్రమం నిర్వహించడంపై మనసారా ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, జిల్లా నాయకులు కేఆర్ రాజ్ కుమార్, హరిబాబు, వైదీక్ శాస్త్ర, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్ఓ మొహమ్మద్ వహీద్, ఆసుపత్రి సభ్యులు శివకుమార్, శేఖర్, పబ్లిక్ గార్డెన్ అధ్యక్షులు ముహమ్మద్ మొయినుద్దీన్ పాలుగున్నారు.

## బొమ్మరాశిపేట గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేకాధికారి

- గ్రామంలోని నర్సరీ, పాఠశాలల పరిశీలన
- వర్షాకాలంలో పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం



**జయభేరి, జులై 23:**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం బొమ్మరాశిపేట గ్రామాన్ని ప్రత్యేకాధికారి సందర్శించారు. అనంతరం గ్రామంలోని నర్సరీ మరియు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను, అంగన్ వాడి స్కూల్ ను ఆయన పరిశీలించారు. నర్సరీలో మొక్కలను విరివిగా పెంచుతూ వాటి సంరక్షణకు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రాథమిక పాఠశాలల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా చూడాలని, మురుగు నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇక పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మమతబాయి, కార్యదర్శి దేవేందర్, కారోబర్ మల్లేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో వన మహోత్సవం

- పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలని పిలుపు : చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



**జయభేరి, జులై 23:**

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్వీ నగర్ లోని శ్రీ సాయి అభయ ఆంజనేయ స్వామీ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి, అనంతరం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కు ప్రతీ ఒక్కరూ పాటు పడుతూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, పంజాల నర్సింహా, ఎ కె నాయుడు, బీమా నాయక్, నర్సింహా, వీరయ్య,, చారి తదితరులు పాల్గొన్నారు.

## వెలుగురీ భిక్షం రెడ్డి మృతి బాధాకరం

- నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జయభేరి, పి ఏ పల్లి :**

పీ ఏ పల్లిమండలం జి. బిమనపల్లి గ్రామానికి చెందిన వెలుగురీ భిక్షం రెడ్డి మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం బిమనపల్లి గ్రామంలో భిక్షం రెడ్డి మృత దేహానికీ పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భిక్షం రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భిక్షం రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి, మద సుధాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ మల్లయ్య, నర్సింహ, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసిరాం, వడత్య బాలు, తదితరులు ఉన్నారు.




## కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేయండి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి పురపాలక, ఐటి శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఇంటి వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం కలదు. ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ హాజరుకానున్నారు కావున బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ, మండల ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## అసెంబ్లీ సమావేశాలు బడ్జెట్ రోజున కేసీఆర్ హాజరు..!

**జయభేరి, హైదరాబాద్:**

అసెంబ్లీ సమావేశాలు. బడ్జెట్ రోజున కేసీఆర్ హాజరు గత డిసెంబరులో జరిగిన శాసనసభ సమావేశాలకు శస్త్రచికిత్స కారణంగా మాజీ సీఎం కేసీఆర్ హాజరు కాలేదు. ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ సమావేశాలకూ ఆయన గైర్హాజరయ్యారు. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుండటంతో.ఈ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అనే అంశంపై ఆసక్తి నెలకొంది.ఈ నెల 25న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో శాసనసభకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

## డ్రగ్స్‌కు అడ్డాగా మారిన గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీ

- డ్రగ్స్.. గంజాయికి అడ్డాగా మారిన గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీ
- అనుమానం ఉన్న స్కూళ్లల్లో స్నిఫర్ డాగ్స్‌తో తనిఖీలు
- గంజాయి కొడుతూ పట్టుబడ్డ 15 మంది గురునానక్ ఇంజినీరింగ్ విద్యార్థులు
- పట్టుబడ్డ విద్యార్థులపై టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు నార్కోటిక్ లేఖ
- గురునానక్ కాలేజీతో పాటు డ్రగ్స్‌కు హబ్‌గా పేరు మోసిన విద్యాసంస్థలు
- ఇండస్ స్కూల్‌లో ఈ-సిగరెట్‌కు అలవాటు పడ్డ స్టూడెంట్స్.



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ లో ప్రముఖ విద్యా సంస్థలు డ్రగ్స్‌కు అడ్డాగా మారుతున్నాయి. గురు నానక్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్, గంజాయికి గురునానక్ ఇంజనీరింగ్ కాలేజ్ అడ్డాగా మారిపోయింది. అనుమానం ఉన్న స్కూల్స్ లో నార్కోటిక్ బ్యూరో స్నిపర్ డాగ్స్ తో తనిఖీలు చేపట్టింది. గంజాయి సేవిస్తూ 15 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పట్టుబడ్డారు. ఇండస్ స్కూల్లోనూ డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈసిగరెట్ కు అలవాటు పడ్డారు విద్యార్థులు. ఉస్మానియా మెడికల్ కాలేజ్, సీబీఐటి, గురు నానక్ ఇంజనీరింగ్ కాలేజ్, ట్రిబుల్ ఐటీ బాసర లాంటి సంస్థల్లో డ్రగ్స్ వినియోగిస్తున్నారు విద్యార్థులు.. స్టూడెంట్స్ మత్తు పదార్థాల బారిన పడుతున్నట్లుగా గుర్తించిన నార్కోటిక్ బ్యూరో.. నోవాటెల్ లోని ఆర్టిస్ట్రీ పబ్బుల్లో ముగ్గురు డ్రగ్ పెడ్లర్లను అరెస్టు చేశారు. కెవ్ పబ్బులో నిర్వహించిన పార్టీలో 52 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహిస్తే 33 మందికి డ్రగ్ పాజిటివ్ వచ్చింది. విద్యా సంస్థల్లో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ.. యువత డ్రగ్స్ బారిన పడుతున్నారు. కోప్టా యాక్ట్ నిబంధనలు పాటిస్తున్నామని నార్కోటిక్ బ్యూరో అధికారులు తెలిపారు. స్కూల్ ఆవరణలో గంజాయితో పట్టుబడితే జువైనల్ ఆక్ట్ కింద కేసులు పెడతామని హెచ్చరించారు. మరోవైపు.. సింబయోసిస్ కాలేజీలో 25 మంది విద్యార్థులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. అలాగే.. ఉస్మానియా హాస్పిటల్ లో ఆరుగురు జూనియర్ డాక్టర్లు గంజాయి సేవిస్తూ అరెస్టు అయ్యారు. జూనియర్ డాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కు లేఖ రాశారు. మరోవైపు.. గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో గంజాయి సేవిస్తున్న 15 మంది విద్యార్థులు అరెస్ట్ అయ్యారు. అలాగే.. సీబీఐటీ కాలేజీలో మరో విద్యార్థికి గంజాయి పాజిటివ్ వచ్చింది. ట్రిబుల్ ఐటీ బాసరలో పలువురు విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడ్డారు. ట్రిబుల్ ఐటీ బాసరకు నాందేడ్ నుండి గంజాయి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు. జేఎన్టీయూ జోగిపేట్ లో ముగ్గురు గంజాయితో పట్టుబడ్డారు. ఇండస్ స్కూల్ తో పాటు సిబిఐటీకి చెందిన పలువురు విద్యార్థులు ఈసిగరేట్ కు అలవాటు అయ్యారు. హైదరాబాదులో పార్టీలు నిర్వహిస్తున్న డీజేలపై ప్రత్యేక నిఘా పెట్టామని అధికారులు తెలిపారు. పలు పబ్బులలో మైనర్లకు మద్యం సరఫరా చేయకుండా కఠిన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఉన్నత పేరు కలిగిన విద్యాసంస్థల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా యాజమాన్యాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని నార్కోటిక్ బ్యూరో అధికారులు తెలిపారు. తెలంగాణలో డ్రగ్స్ ను అరికట్టేందుకు తెలంగాణ పోలీస్ తో పాటు టీఎస్ న్యాబ్ కృషి చేస్తుందన్నారు. గత కొన్ని నెలలుగా డ్రగ్స్ అరికట్టడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. హ్యూమన్ ఇంటెలిజెన్స్ తో పాటు టెక్నికల్ సహకారంతో డ్రగ్స్ ముఠాలను వెంటాడుతున్నామని.. డ్రగ్ పెడ్లర్లలో ఒక భయాన్ని సృష్టించామని తెలిపారు. డ్రగ్స్ కి హాట్స్పాట్ గా మారిన పబ్బులపై నిరంతర తనిఖీలు నిర్వహించామని నార్కోటిక్ అధికారులు చెబుతున్నారు.



## సిబ్బంది ఆత్మవిమర్శ చేసుకుంటూ కలిసికట్టుగా పనిచేయాలి

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ గా పని చేస్తున్న ఎస్ వెంకటయ్య అత్యధిక కేఎంపిఎల్ సాధించినందుకు గాను డిపో మేనేజర్ టి. రమేష్‌బాబు మంగళవారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారికి ప్రశంసా పత్రం అందజేసి శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మాట్లాడుతూ.. బిఎస్ ఫోర్ కు చెందిన హైదరాబాద్ రూట్ బస్సు 444 కిలోమీటర్లు నడిపి 75 లీటర్స్ తో 5.92 అత్యధిక కేఎంపిఎల్ సాధించినందుకు వెంకటయ్యకు ఈ సత్కారం లభించిందని తెలిపారు. డిపోలోనే మిగతా డ్రైవర్లు అందరూ పంచ సూత్రాలు పాటించి, అత్యధిక కేఎంపిఎల్ సాధించాలని కోరారు. కార్మికులలో నూతన ఉత్తేజం నింపేందుకు సంస్థ ఇటువంటి సత్కార కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణతో పాటు కార్మికుల సంక్షేమం మొదటి ప్రాధాన్యత లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జ్ వి సునీత, డిసి దీప్లాల్, ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించాలి

- చెరిపల్లి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మంగళవారం జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలకు, సౌకర్యాల గురించి ప్రధానోపాధ్యాయులు చేరిపల్లి శ్రీనివాసులుని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఆధునికతను సంచరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ సహకారంతో మరమత్తు పనులు చేయించాలని,పాఠశాల ప్రహరీ గోడ పెయింటింగ్ మరియు పాఠశాల బోర్డు ఏర్పాటు చేయాలని, నూతన తరగతి గదులు మంజూరు చేయించాలని కోరారు.పాఠశాల అధ్యాపక బృందం చైర్మన్ కి షాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు, పెద్దన్న, లోక్య నాయక్, ఆబిద్ అలీ,బక్కయ్య, వినోద్ కుమార్,నాగరాజు, పండరీనాథ్, శోభారాణి, శ్రీపతిరావు, కళ్యాణి, కొండయ్య, నాగవాణి, మెర్లిన్ తదితరులు పాల్గొన్నారు.

## సోలిడార్ మూగ చెవిటి పాఠశాలకు ఇడ్లీ పాత్ర, మిక్సి అందజేత



**జయభేరి, దేవరకొండ :**

మానసిక వైకల్యం శరీరానికే కానీ మనస్సుకు కాదని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వసుకుల సత్యనారాయణ అన్నారు. లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బిక్షమయ్య యాదమ్మల కుమార్తె ఈపూరి వర్ష, అనిల్ కుమార్ దాతృత్వంతో ఆర్థిక సహాయంతో మంగళవారం కొండమల్లేపల్లిలోని మూగ చెవిటి పాఠశాలలో ఇడ్లీ పాత్ర మిక్సిని అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ, లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని మానసిక వికలాంగులమన్న విషయాన్ని మరిచి పోటీరంగంలో ముందుకు దూకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ దేవరకొండ అధ్యక్షులు వసుకుల సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర ప్రెసిడెంట్ పార్వతి, జోన్ చైర్మన్ బిక్షమయ్య, లయన్స్ క్లబ్ సెక్రెటరీ సముద్రాల ప్రభాకర్, కోశాధికారి చిలుకూరి నిరంజన్, లయన్ సభ్యులు శిరందాసు కృష్ణయ్య, కుంచకూరి లక్ష్మణ్, వనం శ్రీను, దినేష్, లకుమారపు మల్లయ్య, పాఠశాల సిబ్బంది సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ల్యాబ్ యాక్టివిటీస్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ల్యాబ్ యాక్టివిటీస్ నిర్వహించారు.తరగతి గదిలో పాఠ్యాంశ పుస్తకాల్లో ఉన్న సారాంశాన్ని ల్యాబ్ సహకారంతో విద్యార్థులు ప్రయోగాత్మక అనుభవాన్ని పొందుతారని ఉపాధ్యాయులు తెలిపారు.విద్యార్థులకు అర్థవంతంగా వివరించడానికి ల్యాబ్ యాక్టివిటీస్ అనుకూలంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులకు ప్రయోగాల ద్వారా కొత్త భావనలను నేర్చుకోవడానికి మరియు వారు నేర్చుకున్న వాటి యొక్క ఆచరణాత్మక అనువర్తనాలను వారికి చూపించడానికి ఉపయోగించబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేరుపల్లి శ్రీనివాసులు కొర్ర లోక్య నాయక్, ఆబిద్ అలీ, చంద్రయ్య శోభారాణి, శ్రీపతిరావు, జగదీష్, పండరినాధ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# లాల్ గడి మాలక్ పేట్ లో అక్రమ లే ఔట్

- విధి నిర్వహణ మరిచి వాటాదారులుగా మారిన అధికారులు, పాలకవర్గం....
- పైసా దేదో హమర్సే కామ్ కరావో
- లేని సాకులతో ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ చేస్తున్న ఎస్ ఆర్ వో
- రేపు మాపు అంటూ చర్యలు తీసుకోవడంలో ఆంతర్యం...
- కాసుల వేటలో అధికారు యంత్రాంగం



**జయభేరి, శామీర్ పేట్ :**

మాజీ సీఎం కేసీఆర్ పల్లె లే పట్టణాలకు పట్టుకొమ్మలని గ్రామ అభివృద్దే దేశ అభివృద్ధని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంతో గ్రామాల రూపురేఖలు మారిపోయాయి. దింతో గ్రామాల్లో ఎక్కడ చూసినా భూముల విలువ అమాంతం ఆకాశానికి పెరిగాయి. దింతో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంది గ్రామాల్లో లే ఔట్ లు షురూ అయ్యాయి... ఇంతవరకు బాగానే ఉన్నా అసలు కథ ఇప్పుడే మొదలైంది. వివరాల్లోకి వెళ్తే మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలం లోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలోని సర్వే నెంబర్ 545లోని సుమారు రెండెకరాల పై చిలుక భూమిలో అనుమతులు లేకుండా లే ఔట్ చేశారు.

**లేని అనుమతులను సృష్టించిన అధికారులు,పాలకవర్గం...**

అనుమతులు లేని లే ఔట్ చేసి పాత జీపీ అనుమతులు ఉన్నాయంటూ పాత తేదీల్లో సంతకాలు పెట్టి సృష్టించారు. గత 20 ఏండ్ల క్రిందనే లే చేసినట్టు అనుమతులు పొందినట్టు ప్రచారం చేసి ప్లాట్ల విక్రయాలు చేపట్టారు అక్రమార్కులు... విడ్డురం ఏమిటంటే లేని సర్పంచుల సంతకాలు ఎలా వచ్చాయి అనేది ఒక్క అంతు చిక్కని ప్రశ్న...? దీనికి పూర్తి మద్దతుగా అధికారులు అండగా ఉండి పూర్తి సహకారం అందించి అందిన కాడికి దండుకున్నారనే ఆరోపణలు బహిరంగానే వినిపిస్తున్నాయి.




**విధి నిర్వహణ మరిచి కాసుల వేటలో అధికారులు....**

గ్రామ అభివృద్ధి లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా భాద్యతలు నిర్వహించాల్సిన అధికారులు తమ విధి నిర్వహణ మరిచి ఎక్కడ అక్రమ నిర్మాణాలు, అక్రమ లే ఔట్ లు ఆవుతున్నాయో అక్కడ ప్రత్యక్షమై కాసుల వేట సాగిస్తున్నారు. ఎవరైనా అడిగితే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి కదా అని బహిరంగంగానే బదులు చెప్తున్నారు. అధికారుల విషయమే ఇలా ఉంటే ఇక పాలకుల తీరు ఎలా ఉందో అర్ధంచేసుకోవచ్చు. పాలకులు అధికారులతో కలిసి గ్రామాభివృద్ధి కి తోడ్పడలి కానీ ఇక్కడ మాత్రం కాసుల కోసం ఒక్కటై డబ్బులు దండుకుంటూ గ్రామ ఆదాయానికి ఎసరు పెడుతున్నారు... ఈ తతంగంలో జిల్లా స్థాయి అధికారులు సైతం పాలుపంచుకున్నారని సమాచారం.

**లేని సాకులు చూపుతో అక్రమ రిజిస్ట్రేషన్**

ఈ అక్రమ లే ఔట్ లో గతంలోనే కోర్టు కేసు ఉందని తెలిసినా దర్జాగా శామీర్ పేట్ ఎస్ ఆర్ వో తనకు అవ్వేమి పట్టనట్టు నిబంధనలను తుంగలో తొక్కి రిజిస్ట్రేషన్ చేశారు. ఎవరైనా అడిగితే తమకు ఏమి తెలియదని కోర్టు ఆర్డర్ తో రిజిస్ట్రేషన్ చేశామని ఏమైనా మాట్లాడాలంటే డియర్ వో అధికారులతో మాట్లాడమని చెప్పడం ఆశ్చర్యం గా ఉందని పలువురు ముక్కున వెలుస్కుంటున్నారు. చెయ్యి తడపనిదే శామీర్ పేట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పనులు అవ్వవని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

**అధోరకం పంచాయతీ కార్యదర్శి తీరు**

పంచాయతీ కార్యదర్శికి గ్రామంలో ఏమి జరుగుతుంది అన్న విషయం తెలిసినా పక్కకు కన్నెత్తి చూడని కార్యదర్శి. వచ్చామ ఎంతో కొంత జేబులో వేసుకున్నామ ఎవరైనా ఏదైనా ఆడితే చాయ్ నీరు తెప్పించి చల్ల పరిచామ కాలం వెళ్లబుచ్చామ వెళ్లిపోయామ ఇది వారి తీరు అని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో జరుగుతున్న అక్రమాల పై ఫిర్యాదు చేస్తే పట్టించుకున్న పాపాన కాదు కదా కనీసం కన్నెత్తి చూసిన దిక్కు లేదని గ్రామస్తులు అంటున్నారు. ఫిర్యాదు చేసిన దాని పై అడిగితే నోటీసులు ఇచ్చాము మీకు ఏమైనా కావాలంటే నేను మాట్లాడ్తా అని సమాధానం ఇస్తారు అని చెప్పుకుంటున్నారు.

**వివరణ కోరగా...**

అక్రమ లే ఔట్ విషయమై పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వివరణ కోరగా... తనకు ఏమి తెలియదని గత కార్యదర్శి అన్ని తెలుసు నన్ను ఏమి అడగ వద్దు అన్నారు. లే ఔట్ కి సంబంధించి ఎలాంటి అనుమతులు లేవని కావాలంటే మీరు రాసుకోండి నాపై అధికారులకు ఫిర్యాదు చెయ్యండి అని సమాధానం ఇచ్చారు.

## రేణు శ్రీ కి మెరుగైన వైద్యం అందించాలి

- సేవాలాల్ బంజారా సంఘం జనసేన పార్టీ నాయకులు కొర్ర చందు నాయక్



**జయభేరి, దేవరకొండ :**


హైదరాబాద్ కొత్తపేట ప్రాంతంలో శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్నటువంటి ఆర్ రేణు శ్రీ, బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరం. మార్కులు తక్కువ వస్తున్నాయని కోపంతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని చందు నాయక్ డిమాండ్ చేశారు. కొర్ర చందు నాయక్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం, చేదురుబావి తండకు చెందిన గిరిజన విద్యార్థి. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పిల్లలతో చెలగాటమాడుతూ మార్కుల వేట కోసం తమ ఆర్థిక దోపిడీని కొనసాగించడం కోసం పిల్లల మీద ప్రయోగం చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు అన్నారు, ఇటువంటి కాలేజీని తక్షణమే తమ గుర్తింపును రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన నిలబడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు పాల్పడ్డ అటువంటి రేణు శ్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్నటువంటి శ్రీ చైతన్య కాలేజీ క్యాంపస్ లో గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య కళాశాలలో గిరిజన అమ్మాయి రేణుశ్రీ ఆత్మహత్యకు పాల్పడింది. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పైన కేసు నమోదు చేసి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లీజ్ తాతయ్య మాకు రోడ్లు వేయరా...

**జయభేరి, హైదరాబాద్, జూలై 23:**



వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలుగా ఉన్న రోడ్లు కాస్తా బురద మయమై, వర్షపు నీటితో గుంతలమయంగా మారాయి. అధ్వానంగా మారిన రోడ్లను చూసి ఇద్దరు బాలురు ఓ వీడియోను విడుదల చేశారు. విశ్వజిత్ అనే 8 సంవత్సరాలు బాలుడితో పాటు మరో పిల్లాడు ఈ వీడియోలో ముఖ్యమంత్రిని రోడ్ల బాగు కోసం అభ్యర్థించారు. మేడ్చల్ జవహర్ నగర్ లోని 28వ డివిజన్ శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలోని రోడ్లన్నీ బురద మయంతో ఉన్నాయని.. తద్వారా వచ్చే పోయే వాహనదారులు అదుపుతప్పి కింద పడుతున్నారని బాలురు వివరించారు.రోడ్లపై నడిచే పాదాచారులు కూడా ఇబ్బంది పడుతున్నారని.. ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరు పట్టించుకోవట్లేదని అన్నారు. ఈ బురదతో ఉన్న రోడ్ల వల్ల కాలనీలో ఉన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. గతంలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పటికీ, ప్రస్తుతం మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి అప్పుడు అధికారంలో ఉన్నా కూడా రోడ్లు వేయలేదని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఓట్లేసి గెలిపిస్తే పనులు చేస్తారని, తమ తల్లిదండ్రులకు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని చెప్పానంటూ బాలుడు వీడియోలో చెప్పాడు. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. కాబట్టి, శ్రీ లక్ష్మీనరసింహ కాలనీలో సీసీ రోడ్లు వేయాలని కోరుతున్నామని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్లను ప్రస్తావిస్తూ.. ప్లీజ్ తాతయ్య మా కాలనీకి సీసీ రోడ్లు వేయండి.. ప్లీజ్ ప్లీజ్ అంటూ ఈ బుడ్డోడు చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్రంలో తెగ వైరల్ అవుతున్నాయి. అయితే, ఈ బుడ్డోళ్ల మాటలు విని మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఏమైనా స్పందన వస్తుందా..? అనే దానిపై స్థానికులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం స్పందించి తమ కాలనీల్లో రోడ్లు వేయాలని వారు ఆశిస్తున్నారు.




## ఏఐతో ఉద్యోగాలపై ప్రభావం

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 23:**

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్ (AI) ప్రపంచాన్ని శాసిస్తోంది. దాదాపు అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం అనివార్యంగా మారింది. సెర్చ్ ఇంజన్స్‌మొదలు సోషల్ మీడియా సైట్స్ వరకు ఏఐని ఉపయోగిస్తున్నాయి. ఇక ఈ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తొలి రోజుల్లో నుంచి ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని వార్తలు వస్తూనే ఉన్నాయి. దీనికి అనుగుణంగా ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున జరుగుతోన్న ఉద్యోగాల కోతలు, కొత్త రిక్రూట్‌మెంట్ లేకపోవడంతో ఈ వార్తలకు బలాన్ని చేకూర్చినట్లైంది.అయితే తాజాగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే కూడా ఇదే విషయాన్ని చెబతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉద్యోగులపై కచ్చితంగా తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆర్థిక సర్వే సైతం వెల్లడించింది. ఉద్యోగాల కల్పనపై ఏఐ ప్రతికూల ప్రభావం చూపడం ఖాయమని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిస్తోంది. కృత్రిమ మేధ ఉత్పదకతను పెంచుతుందననడంలో ఎంత వరకు నిజం ఉందో.. ఈ ప్రభావం అనేకరంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల మీద పడుతుందనడంలో కూడా అంతే నిజం ఉందని సర్వేలో పేర్కొన్నారు. రోజుల్లో దాదాపు ప్రతీ రంగంలో ఏఐ మార్పులను తీసుకొచ్చిందని, దీంతో ఆయా రంగాల్లో ఉద్యోగుల సంఖ్య ఖాయమని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ఈ ఏఐ ప్రభావం భారత్‌తో పాటు ప్రపంచంలోని చాలా దేశాలపై కచ్చితంగా ప్రభావం చూపనుందని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో ఊహకందని మార్పులు జరిగే అవకాశం ఉందని సర్వేలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే సర్వేలో పేర్కొన్న విషయాల ప్రకారం ఇప్పటికే చాలా రంగాల్లో ఏఐ వాడాకాన్ని బాగా పెంచేశారు. ఐటీ కంపెనీలతో ఇతర కంపెనీల్లో కూడా ఏఐ వినియోగాన్ని పెంచేశారు. కస్టమర్లకు మెరుగైన సేవలను అందించడంతో పాటు, ఉద్యోగులను తగ్గించుకోవచ్చనే ఉద్దేశంతో కంపెనీలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. ఇక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా.. కస్టమర్ సర్వీస్, టీచింగ్, యాంకరింగ్ వంటి రంగాలపై కూడా ప్రభావం పడనుందని నిపుణులు అంచణాలు వేస్తున్నారు. ఏఐకి సంబంధించిన నైపుణ్యాలను నేర్చుకుంటేనే ఉద్యోగులు రాణించగలని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# పారిస్‌లో కరోనా కలకలం..
# 'ఒలింపిక్స్ విలేజ్'లో హై అలర్ట్

పారిస్ ఒలింపిక్స్ పోటీల ఆరంభానికి ముందే కరోనా కలకలం రేపింది. ఆస్ట్రేలియాకు చెందిన వాటర్ పోలో క్రీడాకారిణికి కరోనా పాజిటివ్ వచ్చింది. దాంతో, అప్రమత్తమైన అధికారులు సదరు ప్లేయర్‌ను ఐసోలేషన్‌లో ఉంచారు. ఆమెతో పాటు కలిసి ఉన్న వాళ్లకు కూడా నిర్వాహకులు కొవిడ్ టెస్టు చేశారు. అయితే.. కొవిడ్ వచ్చింది ఎవరికి? అనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు. 'వాటర్ పోలో జట్టులోని ఇద్దరికీ కరోనా పరీక్షలు జరిపాం. వాళ్లలో ఒకరికి కొవిడ్ పాజిటివ్ వచ్చింది. దాంతో, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సదరు అథ్లెట్‌ను ఐసోలేషన్‌లో ఉంచాం. ఇది టోక్యో కాదు. అందుకని కంగారు పడాల్సిన పనిలేదు. ఆమె రోజూవారీగానే ట్రైనింగ్ తీసుకుంటోంది. కాకపోతే ప్రత్యేక గదిలో ఉంటోంది. అయితే.. ఆమెకు మళ్లీ పరీక్షలు నిర్వహిస్తాం. మా వైద్య బృందం క్లియరెన్స్ ఇచ్చాకే ఆమెను పోటీలకు అనుమతిస్తాం' అని ఆస్ట్రేలియా ఒలింపిక్స్ టీమ్ చీఫ్ అన్నా మేర్స్ వెల్లడించింది.


కరోనా కలకలం నేపథ్యంలో ఒలింపిక్ విలేజ్‌లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఆటగాళ్లు, సిబ్బందికి ఏమాత్రం జలుబు, అస్వస్థత వంటి లక్షణాలు ఉన్నా వెంటనే కొవిడ్ పరీక్షలు జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జూలై 26వ తేదీన పారిస్ వేదికగా ఒలింపిక్స్ షురూ కానుంది. ఈసారి 460 మందితో కూడిన ఆస్ట్రేలియా బృందం విశ్వ క్రీడల్లో పాల్గొంటోంది.



# సునీతా విలియమ్స్ వచ్చేది ఎప్పుడు

**జయభేరి, న్యూయార్క్, జూలై 23:**

సునీతా విలియమ్స్‌తోపాటు, బుచ్ విల్మోర్‌ను నాసా ఈ ఏడాది జూన్ 6వ తేదీన అంతరిక్షంలోకి పంపించింది. బోయింగ్ సంస్థ తయారు చేసిన స్టార్ లైనర్‌లో వీరు ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌కు వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం వీరు కేవలం వారం రోజులు అంటే.. జూన్ 14 వరకే అక్కడ ఉండాలి. 15వ తేదీన తిరిగి భూమికిరావాలి. కానీ సునీతా విలియమ్స్, విల్మోర్ నెల రోజులకుపైగా అంతరిక్షంలోనే ఉన్నారు. వీరిని ఐఎస్ఎస్‌లోకి తీసుకెళ్లిన స్పేస్ రాకెట్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలతో వారు అక్కడే ఉండిపోయారు. అయితే స్టార్‌లైర్‌కు నాసా మరమ్మతులు చేపట్టింది. కానీ అవి సత్ఫలితాలు ఇవ్వడం లేదు. నాసా సైంటిస్టుల సూచన మేరకు ఐఎస్ఎస్‌లో ఉన్న సైంటిస్టులు కూడా స్టార్‌లైనర్‌కు మరమ్మతులు చేస్తున్నారు. కానీ, ఇప్పటివరకు స్టార్‌లైన్ తిరిగి భూమికి చేరే తేదీపై నాసా స్పష్టత ఇవ్వడం లేదు. ఇదిలా ఉండగా తాము బోయిగ్ స్పేస్ క్యాప్సూల్ స్టార్‌లైనర్‌లో అంతరిక్షంలోకి వెళ్లామని, తిరిగి అదే క్యాప్సూల్‌లో భూమికి వస్తామని తెలిపారు. ఈమేరకు వారు అంతరిక్షం నుంచే తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. థ్రస్టర్ పరీక్ష పూర్తయ్యాక తమ తిరుగు ప్రయాణం ఉంటుందని తెలిపారు. ఇదే సమయంలో గడువు దాటినా వ్యోమగాములు మాత్రం నాసాపై ఎలాంటి ఫిర్యదు చేయలేదు. ఐఎస్ఎస్ సిబ్బందికి సహాయం చేస్తూ ఎంజాయ్ చేస్తున్నామని తెలిపారు. స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ తమను ఇంటికి తీసుకొస్తుందని నమ్మకంతో ఉన్నారు.ఇదిలా ఉంటే.. సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్ అంతరిక్షంలోకి వెళ్లి నెల దాటింది. అయినా స్టార్‌లైనర్‌తో తలెత్తిన సమస్యలపైగానీ, ఆస్ట్రోనాట్స్ తిరిగి భూమికి వచ్చే తేదీపైగానీ నాసా ఎలాంటి ప్రకటన చేయడం లేదు. మరమ్మతులు చేస్తున్నామని మాత్రమే చెబుతోంది. దీంతో వారు ఎప్పుడు భూమికి చేరుకుంటారన్న ప్రశ్నకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు. ఇద్దరూ సేఫ్ల్యాండ్ కావాలంటే.. స్టార్‌లైనర్ మరమ్మతులు పూర్తికావాలి. అవి ఎప్పటికి పూర్తవుతాయన్నది కూడా తెలియడం లేదుప్రపంచంలో అతిపెద్ద విమానాల తయారీ సంస్థ బోయింగ్ ప్రపంచ కుబేరుడు తయారు చేయించిన అంతరిక్ష నౌక స్పేస్ ఎక్స్‌కు దీటుగా స్టార్‌లైనర్‌ను తయారు చేసింది. అనేక పరీక్షల తర్వాత నాసా దీనిలో సునీతా విలియమ్స్, బుచ్‌విల్మోర్‌ను అంతరిక్షంలోకి పంపాలని నిర్ణయించింది. ఈమేరు ఇద్దరు ఆస్ట్రోనాట్‌లను సిద్ధం చేసిన తర్వాత రాకెట్‌లో సాంకేతిక సమస్యలతో పర్యటన వాయిదా వేశారు. తర్వాత మళ్లీ కౌంట్‌డౌన్ ప్రారంభించాక స్టార్‌లైనర్‌లో హీలియం లీక్ అవుతున్నట్లు గుర్తించారు. దీంతో మళ్లీ పర్యటన వాయిదా వేశారు. మూడో ప్రయత్నంలో జూన్ 5న స్టార్‌లైన్ నాసా నుంచి అంతరిక్ష కేంద్రంలోకి దూసుకెళ్లింది. అయితే స్టార్‌లైనర్ ఐఎస్ఎస్‌కు చేరుకోకముందే_ _ _మళ్లీ హీలియం లీకేజీని గుర్తించారు. అయినా ప్రమాదం లేదని నాసా ప్రకటించింది. ఇద్దరు వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు చేరుకోవడంలో ఊపిరి పీల్చుకున్నారు. సంస్థకు లక్షల కోట్ల వ్యాపారం చేస్తోంది. విమానాలను ప్రపంచ వ్యాప్తంగా విక్రయిస్తోంది. తొలిసారి స్పేస్ రాకెట్ తయారు చేసింది. అయితే అది విఫలమైంది. అయితే.. ప్రతిష్టాత్మక సంస్థ బోయింగ్ వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు అగ్రరాజ్యం అమెరికా ప్రయత్నాలు చేస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బోయింగ్ తయారు చేసిన విమానాలు కూలిపోతున్నాయి. మరోవైపు స్టార్‌లైనర్ వైఫల్యాన్ని అధికారికంగా ప్రకటిస్తే.. సంస్థకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఈ నేపథ్యంలో అమెరికా.. స్టార్‌లైనర్ సమస్యను బయటపెట్టడం లేదని తెలుస్తోంది.ఇక సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ కిందకు రావడానికి ఐఎస్ఎస్‌లో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ అక్కడ సిద్ధంగా ఉంది. అయినా నాసా స్టార్‌లైనర్ మరమ్మతుల పేరుతో కాలయాపన చేస్తోంది. స్పేస్ ఎక్స్‌లో వ్యోమగాములను తీసుకువస్తే.. స్టార్‌లైనర్ విఫలం అయినట్లు అంగీకరించాల్సి ఉంటుంది. దీంతో లక్షల కోట్లు వృథా అవడమే కాకుండా బోయింగ్ ప్రతిష్ట దెబ్బతింటుంది. ఈ నేపత్యంలోనే బోయింగ్ సంస్థ ఆ విషయాన్ని పక్కదోవ పట్టించేందుకు ఉట్ర చేస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ట్రంప్‌పై దాడి.. మైక్రోసాఫ్ట్ సమస్యలను తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఎప్పుడు భూమికి చేరుతారనే విసయంలో మాత్రం క్లారిటీ లేదు.



## జిమ్ వెళ్లే సమయం
# బడ్జెట్ లేవా?

**బరువు తగ్గాలనుకునే వారిలో మీరు కూడా ఒకరైతే, కానీ జిమ్‌లో గంటల తరబడి చెమటలు పట్టించే సమయం లేకపోతే కొన్ని ఫిట్ నెస్ చిట్కాలు తెల్సుకోండి.**

శరీరాన్ని ఫిట్ గా ఉంచుకోవాలనుకునే వారిలో మీరు కూడా ఉంటే జిమ్ కు వెళ్లాలనే ఆలోచన వచ్చే ఉంటుంది. కానీ వెళ్లడానికి ఎంత ప్రయత్నించినా సమయం, బడ్జెట్ సరిపోకపోవచ్చు. కాబట్టి టెన్షన్ వదిలేసి ఈ సులభమైన ఫిట్ నెస్ టిప్స్ ను అనుసరించడం ప్రారంభించండి. ముఖ్యంగా మహిళలకు జిమ్ కోసం సమయం కేటాయించడం మరింత కష్టం. ఇంటి పనులు, ఆఫీసును మేనేజ్ చెయ్యడంలోనే నిమగ్నం అవుతున్నారంతా..

ఈ నిర్లక్ష్యం వల్ల ఊబకాయం, బీపీ వంటి జీవనశైలి సమస్యలు ముందుగానే చుట్టుముడతాయి. కానీ ఈ రోజు మేము మీతో చెప్పబోయే ఫిట్ నెస్ చిట్కాల కోసం జిమ్ వెళ్లక్కర్లేదు. డబ్బు ఖర్చు పెట్టక్కర్లేదు. కొన్ని పనుల ద్వారా కేలరీలను సింపుల్ గా కరిగించుకోవచ్చు. అవేంటో చూడండి.

**జంపింగ్ రోప్:** జంపింగ్ రోప్ లేదా స్కిప్పింగ్ చేయడం వల్ల మీ శరీరంలోని ముఖ్య భాగాల్ని బలోపేతం చేస్తుంది. ఇది బెల్లీ ఫ్యాట్ తగ్గించడానికి, కండరాలను దృఢం చేయడానికి సహాయపడుతుంది. జంపింగ్ రోప్ మీ కోర్, కాలి కండరాలను బలోపేతం చేస్తుంది. రోజుకు కనీసం 50100 సార్లు జంప్ చేయడం వల్ల ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

**ఇంటి పనులతో:** ఇంట్లో రోజూవారీ పనులను చేసుకుంటే చాలా రకాల వర్కవుట్లు అయిపోతాయి. ముఖ్యంగా బట్టలు ఉతికితే శరీరంలో చాలా కండరాలు పనిచేస్తాయి. బట్టలను చేతితో ఉతకడం, పిండడం ఆరబెట్టడం గొప్ప వ్యాయామం. ఇలా చేయడం వల్ల 100 నుంచి 200 కేలరీలు బర్న్ అవుతాయి.

అలాగే ఇల్లు తుడవడానికి మాప్ బదులుగా పాతకాలం పద్ధతి పాటించండి. అంటే కూర్చుని ముందుకు కదులుతూ తుడుస్తూ వెళ్లండి. ఇది ముఖ్యంగా మహిళల్లో మంచి వ్యాయామం.

కూరగాయలు కట్ చేయడానికి కత్తి బదులుగా కత్తిపీట వాడండి. దీంతో రెండు చేతులకూ వ్యాయామం అవుతుంది. కూర్చుంటూ లేస్తూ ఉండాలి కాబట్టి కేలరీలు కూడా ఎక్కువ బర్న్ అవుతాయి. ఒక రకమైన స్క్వాట్స్ అనుకోండివి. గదులు ఊడవడానికి బాగా వంగండి. మీకు ఏ శ్రమా ఇవ్వండి పొడవాటి చీపుర్లకు బదులు పాతకాలంలో వాడే ఈత చీపుర్లు, పొట్టి చీపుర్లు వాడండి. మీరు వండి ఊడ్చినప్పుడు మంచి వ్యాయామం అవుతుంది.

ఇవన్నీ ఫిట్‌నెస్ కోసం ఇంటి పనుల్లో మీరు పాటించదగ్గ చిట్కాలు. జిమ్ కు ప్రత్యేకంగా సమయం కేటాయించలేకపోతే మీరు చేసే పనుల్లో మార్పులు చేసుకుంటే ఆరోగ్యం మీ సొంతమవుతుంది.

**మెట్లు ఎక్కడం, దిగడం:** ఆఫీసుల్లో, ఇంట్లో పైకి కిందికి వెళ్లడానికి లిఫ్టు వాడటం పూర్తిగా మానేయండి. బదులుగా మెట్ల మార్గానికి ప్రాధాన్యం ఇవ్వండి. మీరు మెట్లు ఎక్కడం, దిగడం వల్ల కాళ్ల కండరాలు బలపడటంతో పాటు ఎముకలు ఆరోగ్యంగా ఉండి పాదాల కింది భాగాన కండరాలు కూడా దృఢంగా మారతాయి. కాళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి.

**డ్యాన్స్:** మీ మానసిక స్థితిని మెరుగుపరచడమే కాకుండా డ్యాన్స్ గొప్ప కార్డియో వ్యాయామం కూడా. డ్యాన్స్ కోసం, మీరు ఇంట్లో భాంగ్రా, జుంబా లేదా ఏదైనా నృత్యం రకాన్ని అభ్యసించడం ద్వారా చాలా కిలోల బరువు తగ్గవచ్చు.

**బాత్రూమ్ క్లీనింగ్:** బాత్రూం క్రమం తప్పకుండా శుభ్రపరచడం మీ మొత్తం శరీరానికి వ్యాయామం. ఇలా చేయడం వల్ల బాత్రూమ్ బ్యాక్టీరియా ఫ్రీగా ఉండటమే కాకుండా 150 నుంచి 300 క్యాలరీలు బర్న్ అవుతాయి.






# డివోషనల్ థ్రిల్లర్ శివం భజే

అశ్విన్ హీరోగా నటిస్తున్న డివైన్ సస్పెన్స్ థ్రిల్లర్ 'శివం భజే'. అప్సర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 1న విడుదలకానుంది. మంగళవారం ట్రైలర్‌ను యువ హీరో విశ్వక్‌సేన్ విడుదల చేశారు. ఇంటర్నేషనల్ క్రైమ్ ఎలిమెంట్స్, మర్డర్ మిస్టరీతో పాటు శివుడి నేపథ్యంలో వచ్చే డివోషనల్ అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. తెలుగు తెరపై ఇప్పటివరకు రానటువంటి విభిన్న కథాంశమిదని, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కించామని, ప్రేక్షకులకు ఆద్యంతం థ్రిల్‌ని పంచడంతో పాటు సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: దాశరథి శివేంద్ర, సంగీతం: వికాస్ బడిస, ప్రొడక్షన్ డిజైనర్: సాహి సురేష్, దర్శకత్వం: అప్సర్.





# ప్రవాస భారతీయుడి కథ

బిగ్‌బాస్ ఫేమ్ అలీ రజా, సీతా నారాయణన్ జంటగా నటిస్తున్న చిత్రం 'రామ్ ఎన్‌ఆర్‌ఐ'. 'పవర్ ఆఫ్ ది రిలేషన్‌షిప్' ఉపశీర్షిక. ఎన్. లక్ష్మీనందా దర్శకుడు. మువ్వా సత్యనారాయణ నిర్మాత. ఈ నెల 26న విడుదలకానుంది. ఇటీవల ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. యువతకు స్ఫూర్తినిచ్చే అంశాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, పుట్టి పెరిగిన ఊరికి ఓ ఎన్‌ఆర్‌ఐ ఎలాంటి సహాయం చేశాడన్నదే చిత్ర కథాంశమని దర్శకుడు తెలిపారు. సందేశంతో పాటు చక్కటి కామెడీ ఉంటుందని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# రానా నాయుడు 2 లో అదే కంటెంట్ వుంటుందా?

విక్టరీ వెంకటేశ్, రానా దగ్గుబాటి ప్రధాన పాత్రల్లో నటించిన రానా నాయుడు వెబ్ సిరీస్ ఏడాది క్రితం విడుదలైంది. దీనిని సుపర్ణ్ వర్మ, కరణ్ అన్షుమన్ కలిసి దర్శకత్వం వహించారు. ఈ సిరీస్ ని దగ్గుబాటి అభిమానులు భారీ స్థాయిలో వీక్షించారు. ఈ సిరీస్ లో హీరో వెంకటేష్ , రానా తండ్రి కొడుకులు లాగా మొదటిసారి కలిసి నటించారు. ఈ వెబ్ సిరీస్ పై చాలా విమర్శలు వచ్చాయి. విక్టరి వెంకటేష్ లాంటి ఫ్యామిలి కథానాయకుడు, రానా లాంటి హీరోలు ఇలాంటి బోల్డ్ కంటేంట్, అడల్ట్ కంటేంట్ ఉన్న సీరీస్ లు చేయడం ఏంటనీ చాలా విమర్శలు ఎదురుకున్నారు. ఇంత పెద్ద హీరో ఇలాంటి సినిమాలు చేయాల్సిన ఖర్మ ఏంటని కొంతమంది బాహాటంగానే విమర్శించారు. అయితే తాజాగా ఈ సిరీస్ సీజన్ 2 రాబోతుందని మేకర్స్ ప్రకటించారు. ఈ సిరీస్ రెండవ భాగం షూటింగ్ ప్రారంభమైనట్లుగా నెట్ ఫ్లిక్స్ ఒక వీడియోను విడుదల చేసింది . ఈ వీడియోలో రానా దగ్గుబాటి, విక్టరి వెంకటేష్, బాలీవుడ్ హీరో అర్జున్ రాంపాల్ కనిపిస్తున్నారు. సెకండ్ సిరీస్ లో అర్జున్ రాంపాల్ విలన్ గా నటిస్తున్నట్లు సమాచారం. అయితే సీజన్ 2 కూడా అదేవిధంగా బోల్డ్ గా ఉండబోతుందా అంటూ ఆల్రెడీ ట్రోల్స్ మొదలయ్యాయి. త్వరలోనే `రానా నాయుడు2` ప్రేక్షకుల ముందుకు రాబోతుందని మేకర్స్ వెల్లడించారు. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సీరిస్ రానుంది. త్వరలోనే టెలికాస్ట్ డేట్‌ను కూడా ప్రకటించే అవకాశం వుంది





# బచ్చన్ మాస్ జాతర

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. హరీష్‌శంకర్ దర్శకుడు. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని రెండో గీతం 'రెప్పల్ డప్పుల్'ను ఈ నెల 25న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాటకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో ఆయన కలర్‌ఫుల్ ఫ్యాన్సీ కాస్ట్యూమ్స్‌లో కనిపిస్తున్నారు. మిక్కీ జే మేయర్ స్వరపరచిన ఈ గీతం హుషారైన బీట్‌తో సంగీత ప్రియుల్ని ఆకట్టుకుంటుందని, రవితేజ డ్యాన్స్ ప్రత్యేకాకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం పేర్కొంది. ఈ సినిమాలో రవితేజ..అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపిస్తారని, మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. భాగ్యశ్రీబోర్సే, జగపతిబాబు, సచిన్ ఖేడేకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: మిక్కీ జే మేయర్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, రచనదర్శకత్వం: హరీష్‌శంకర్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com